# ఎన్బిఎస్యు యూనిట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే





మక్తల్, ఆగస్టు 19 (తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్.బి.ఎస్.యు(న్యూ బార్న్ స్టెబిలైజ్ యూనిట్) ను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
ఇప్పటివరకు నవజాత శిశువుకు రక్తహీనత పసిరికలు లాంటి సమస్యలు ఏర్పడినప్పుడు జిల్లా ఆసుపత్రికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉండేదని ప్రస్తుతం మక్తల్ ప్రభుత్వాసుపత్రిలోనే 15 లక్షల రూపాయలతో యూనిట్ ఏర్పాటు చేయడంతో నవజాత శిశువులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ సూపర్డెంట్ డాక్టర్ రంజిత్, ఇన్చార్జి డిఎంహెచ్ఓ డాక్టర్ శైలజ, డాక్టర్ చక్రధర్ గౌడ్, డాక్టర్ పార్వతి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాజేష్,
జూనియర్ అసిస్టెంట్ యాదగిరి, మునవర్ అలీ, శ్రీధర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిడుగుర్తి గ్రామంలో అంగన్ వాడి భవనం, రైతు వేదిక భవనం ప్రారంభం

## – పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 19(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని ఊట్కూర్ మండలం, లోని నిడుగుర్తి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించి, అంగన్ వాడి భవనం మరియు రైతు వేదిక భవనంప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు కావున ప్రతి రైతు పడే కష్టాలు అన్నీ చూసాడు కాబట్టి రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతు బంధు, ఉచిత కరెంట్ వంటి పథకాలు అమలు చేయడం వల్ల రైతులు సుఖంగా ఉంటున్నారు. రైతులు చెమటోడ్చి పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తున్నారు. నియోజక వర్గం లో ఈ రోజు ఉదయం నుంచి ఇప్పటివరకు 100 బీసీ, దళిత బంధు, గొర్రెల పంపిణీ చేయడం జరిగిందన్నారు. కేంద్రం నుండి ఒక్క మెడికల్ కాలేజీ కూడా శాంక్షన్ కాలేదు అని మన ముఖ్యమంత్రి వాటి గురించి ఆలోచించడం మానేసి తానే స్వయంగా జిల్లాకు ఒక్కటి చొప్పున 33జిల్లాలకు 33కాలేజీలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఇప్పటి వరకు తన పొలానికి వెళ్లి పంటలు పరిశీలిస్తారు. కావున సమయానికి పంటకు కావాల్సిన వసతులు కల్పించాలి అన్నారు.




# ముదిరాజ్ ప్లీనరీ గోడపత్రిక ఆవిష్కరణ



మక్తల్, ఆగస్టు 19(తీన్మార్ న్యూస్): ఈ నెల 25న హైదరాబాద్ లో జరగబోయే ముదిరాజ్ ప్లీనరీ మహా సభను విజయవంతం చేయాలని కోరుతూ పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్ గోడ పత్రికను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజుల సంఖ్యాబలం ఎక్కువ ఉన్నందున ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక అసెంబ్లీ సీటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మక్తల్ నియోజక వర్గంలోని ముదిరాజ్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ పత్రికలు ముదిరాజ్ అంజయ్య చారి, మామిళ్ల పృథ్వీరాజ్, నవీన్ కుమార్, శివశంకర్, లింగప్ప,యదగిరి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర బాలన్న

దేవరకద్ర ప్రతినిధి, ఆగస్టు 19(తీన్మార్ న్యూస్): భుత్పుర్ మండలం, అన్నసాగర్ గ్రామంలో దేవాలయంలో జరిగిన దైవిక కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీశ్రీ విగ్నేశ్వర, రాజేశ్వరి సహిత రాజరాజేశ్వరి స్వామి, ఆంజనేయ స్వామి, నాభిషిల మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలిమ నర్సింహ, బీజేపీ బూత్ అధ్యక్షులు నవీన్, చెన్నయ్య మరియు బీజేపీ నాయకులు నరేష్, శివరాజు, శివ, ఆంజనేయులు, మల్లేష్, చెన్నయ్య, ఆంజనేయులు, శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.
అనంతరం భూత్పుర్ పట్టణ వాస్తవ్యులు శ్రీ కిషన్ రావ్ జన్మదిన సందర్భంగా వారి స్వగృహానికి విచ్చేసిన దేవరకద్ర బాలన్న వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జైపాల్ రెడ్డి, సతీష్, రాఘవేంద్ర, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్ బిల్డింగ్ కు అన్ని విధాలుగా సహాయం అందిస్తాం

## – మున్సిపల్ చైర్మన్ సుఖేశిని విశ్వేశ్వర్



దేవరకద్ర ప్రతినిధి, ఆగస్టు 19(తీన్మార్ న్యూస్): కొత్తకోట ప్రపంచ ఫోటో దినోత్సవం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ సుఖేషిని విశ్వేశ్వర్ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ సుకేసిని విశ్వేశ్వర్ ఫోటో యూనియన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి మున్సిపల్ చైర్మన్ వారిచే ఐడి కార్డు పంపిణీ చేశారు. ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ సుకేసిన విశ్వేశ్వర్ ని శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వెంకటేశ్వర్ రెడ్డి నిధుల నుండి 4 లక్షల రూపాయలు ఫోటోగ్రాఫర్ బిల్లింగ్ మంజూరు అయ్యాయి మరికొన్ని నిధుల నుండి బిల్డింగు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు ఫోటోగ్రాఫర్ సంఘం అధ్యక్షులు అంజన్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు గోపాల్, కోశాధికారి వంశీ శీను, ప్రధాన కార్యదర్శి బాలరాజు, సంఘం సభ్యులు సత్య నారాయణ, సలాం, ముజీబ్ అల్లావుద్దీన్, రాజు, స్వామి, ఆంజనేయులు, ఉస్మాన్, గోవర్ధన్, రమేష్, భూపాల్, రామకృష్ణ, రవి, శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, రామకృష్ణ, అశోక్, వెంకటేష్, మహేందర్, కరీం, శేకర్, తదితరులు పాల్గొన్నారు.

# యాచారం లో ఘనంగా 184వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు

యాచారం, ఆగస్టు 19(తీన్మార్ న్యూస్): యాచారం మండల కేంద్రంలో 184వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను అరుణ ఫోటో స్టూడియో వద్ద మండల అధ్యక్షులు లింగం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫోటో సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు లింగం యాదవ్ మాట్లాడుతూ నానాటికి ఫోటోగ్రాఫర్లు అంతరించిపోతున్నారని ఒకప్పుడు ఫోటోగ్రాఫర్ లేనిది ఏ కార్యక్రమం నిర్వహించేవారు కారని నేటి ఆధునిక కాలంలో మొబైల్ సెల్ ఫోన్లో కారణంగా ఫోటోగ్రాఫర్ల వృత్తి ప్రశ్నార్థకంగా అయ్యిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫోటోగ్రాఫర్ లేని సమాజాన్ని ఊహించుకోలేమని ఈ వృత్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెప్పారు. ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లకు రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దెంది మహేందర్ రెడ్డి, సీనియర్ ఫోటోగ్రాఫర్ వెంకటేష్ యాదవ్, ఆనంద్, ఉపాధ్యక్షులు నడ్డి నరేందర్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారి నడ్డి విజయ్ కుమార్, యాదగిరి, జగన్, విజయ్, వెంకటేష్ ముదిరాజ్, బార్ల మల్లేష్, రాజు, శేఖర్, మహేష్, గిరి, అశోక్, నరసింహ్మా, వెంకటేష్, నగేష్, దీపక్ మధు, హరిబాబు, నవీన్, భాష తధితరులు పాల్గొన్నారు.




# అర్హులైన దళితులందరికీ దళిత బంధువు వర్తింపచేయాలి

## – గృహలక్ష్మి పథకంలో ఎస్సీలకు ఎక్కువ కేటాయించాలి

## – కెవిపిఎస్ డిమాండ్




పాలేరు, ఆగస్ట్ 19(తీన్మార్ న్యూస్): అర్హులైన దళితులందరికీ దళిత బంధువును రాష్ట్ర ప్రభుత్వం వర్తింప చేయాలని, నూతనంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో దళితులకు ఎక్కువ ఇండ్లను కేటాయించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ( కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో యడవల్లి పద్మా రెడ్డి భవనంలో కెవిపిఎస్ మండల సదస్సు జరిగింది.
ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలల్లో దళిత బంధు ఒకటని ఈ దళిత బంధువును రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని, అలాగే మండలంలో ఉన్నటువంటి దళితులందరికీ దళిత బంధు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గృహలక్ష్మి పథకంలో అత్యధికంగా ఇండ్లను ఎస్సీలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కెవిపిఎస్ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో దళితవాడల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కనీసం రోడ్లు, డ్రైనేజీలు సరిగా లేవని వర్షాలు వస్తే దళితవాడలో ఎక్కడ చూసినా సమస్యలే ఉన్నాయని, దళితవాడలో ఇలాంటి పరిస్థితులే ఇకముందు కూడా ఉంటే ఈ వర్షాలకు అంటూ రోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. తక్షణమే దళితవాడలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సదస్సు నుంచి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం ఎంపీడీవో రమాదేవి కి సమస్యలతో కూడిన పత్రాన్ని అందజేశారు. మూడు గన్యా నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొండ వేణు, మునగాల నవీన్, ఐలపోగు రామనాథం, సంద్ర రాజ్ కుమార్, దారమల్లు మంజునాథ, ఉప్ప రమేష్, ఇరుగు కార్తీక్, గద్దల శ్రావణ్, నందిగామ సంధ్య, మేళ్లచెరువు లలిత, తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు పకడ్బందీగా చేయాలి

## – ఏడీఏ విజయ్ చంద్ర





పాలేరు, ఆగస్ట్ 19(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలంలోని రైతు వేదికలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర, వ్యవసాయ విస్తరణాధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఈఓ అందరూ పంట నమోదును పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. 11వ వ్యవసాయ గణనను కూడా ఏఈఓలందరూ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం వారాలలో రైతు వేదికల్లో రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఏవోలు వాణి, అరుణకుమారి, నాగేశ్వరరావు, సీతారాంరెడ్డి, 29 క్లస్టర్ల ఏఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ బియ్యం కాదు బలమైన పోర్టిఫైడ్ బియ్యం

## – వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్






భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 19(తీన్మార్ న్యూస్): ఉన్నత ప్రమాణాలతో ఫోర్టిఫికేషన్ ద్వారా అవసరమైన సూక్ష్మ పోషకాలను అందించే బలవర్ధకమైన బియ్యం ను రేషన్ షాపుల ద్వారా అందించే ప్రక్రియ ఆగష్టు నెల నుండి ప్రారంభమైందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. శనివారం ఆయన భువనగిరి పట్టణంలోని 3 వ రేషన్ షాపు వద్ద రేషన్ వినియోగదారులతో ఆయన మాట్లాడారు. బియ్యం లో కృత్రిమంగా విటమిన్లు, ఇతర పోషకాలను కలిపి అందించే బియ్యాన్ని కొందరు అవగాహన లేక ప్లాస్టిక్ బియ్యం గా భావించి అట్టి బియ్యాన్ని తీసివేసి వండుతున్నారని ఆయన అన్నారు. అట్టి బియ్యాన్ని తప్పనిసరిగా మిగిలిన బియ్యంతో కలిపి వండాలని ఆయన కోరారు. మొదటగా కొన్ని బియ్యాన్ని తీసుకుని దానిని పిండిగా మార్చి దానికి ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ–12 వంటి పోషకాలు కలిపి ఆ పిండిని బియ్యం గింజలు ఆకారంలో కెర్నెల్స్ గా మార్చడాన్ని "పోర్టిఫైడ్ బియ్యం" అంటారని ఆయన తెలిపారు. రేషన్ షాపులకు సరఫరా చేసే ప్రతి 50 కిలోల బియ్యం బస్తాలో అరకిలో పోర్టిఫైడ్ బియ్యం కలిపి సరఫరా చేస్తున్నారని ఆయన తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 2,16,942 రేషన్ కార్డులకు 4,220.942 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు పంపిణీ చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ బలవర్ధకమైన బియ్యం వాడటం వల్ల పేదలకు పోషకాలు అందించడమే కాకుండా, రోగనిరోధక శక్తి పెరుగుతుందని, రక్తహీనత సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. ఇలాంటి బలవర్ధకమైన బియ్యం ను ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు, ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. సాధారణ బియ్యం వాడటం వల్ల కేవలం పిండి పదార్థాలు మాత్రమే లభిస్తాయని, పోర్టిఫైడ్ బియ్యం కలిపి వాడటం వల్ల పోషకాలతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఆయన అన్నారు. కొందరు అవగాహన రాహిత్యంతో ప్లాస్టిక్ బియ్యం గా ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి అబద్ధపు ప్రచారాల పై ప్రజలు, వినియోగదారులు అప్రమత్తం ఉండాలని ఆయన కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు మన్నె యాదగిరి, రేషన్ లబ్దిదారులు మాదాసు కలమ్మ, రేషన్ వినియోగదారులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 21వ తేదీన రాష్ట్రవ్యాప్త కలెక్టరేట్ల ముట్టడి

## – ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్




ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగష్టు 19(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మం నగరంలోని స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న 5,177 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ లు రియంబర్స్ మెంట్ లను విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో విలయతాండవం చేస్తున్న సమస్యలను పరిష్కరించాలని పలు విద్యా రంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చామని రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విద్యార్థి లోకం విద్యావేత్తలు మేధావులు ప్రజాస్వామికవాదులు అందరూ కూడా ఈ కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని, విద్యార్థులు సమస్యలు పరిష్కారం కోసం పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి పాల్గొనాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు వీరేందర్, సరళ, జిల్లా కమిటీ సభ్యురాలు సంగీత, నాయకులు జగదీష్, మహేష్, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమ యాదవులు అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 19(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా కేంద్రంలోని ఉట్కుర్ మండలం, చిన్నపొర్ల గ్రామంలో శనివారం ఎమ్మెల్యే గొర్రెల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గొల్ల కురుమ యాదవుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.
రెండవ విడత భాగంలో చిన్నపొర్ల గ్రామంలో 12 యూనిట్లు పంపిణీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్, గ్రామ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.



